# ప్రపంచ బ్యాంకు

వార్తా ప్రకటన 2004/89/S

సంప్రదించండి: క్రిస్టఫర్ నీల్
(202) 473-7229
Cneal1@worldbank.org
సింథియా కేస్ (టీవీ/రేడియో)
(202) 473-2243
Ccase@worldbank.org
ఎరిక్ నోరా
(202) 458 4735
enora@worldbank.org

## విధాన పరమైన ప్రమాదాలను, వ్యయాలను, పోటీకి అడ్డుగోడలను సడలించడం వేగవంతమైన అభివృద్ధికి, పేదరికం తగ్గించేందుకు కీలకమైనది: ప్రపంచ అభివృద్ధి నివేదిక 2005

వాషింగ్టన్, సెప్టెంబర్ 28–2004– వేగవంతమైన అభివృద్ధి,  పేదరికం తగ్గింపు సాధించాలంటే ప్రభుత్వాలు విధాన పరమైన ప్రమాదాలు, వ్యయాలను తగ్గించాల్సి ఉన్నది. అంతే కాక రైతులు, చిన్న సంస్థల నుండి స్థానిక ఉత్పాదక కంపెనీలు, బహుళ జాతి సంస్థలతో సహా అన్ని సంస్థలు  ఎదుర్కొనే పోటీకి ఆంక్షలను తగ్గించవలసిన అవసరం ఉన్నది– అని 2005 సంవత్సరానికి ప్రపంచ బ్యాంకు వార్షిక ప్రపంచ అభివృద్ధి నివేదిక పేర్కొంటున్నది. దీన్ని నేడిక్కడ ఆవిష్కరించారు.

“మెరుగైన పెట్టుబడుల వాతావరణం అభివృద్ధికీ పేదరికం తగ్గింపునకూ కీలకమైనది” అని ప్రపంచ బ్యాంకు సీనియర్ ఉపాధ్యక్షుడు, ప్రధాన ఆర్థిక వేత్త ఫ్రాంకోయిస్ బూర్గుయినాన్ ఈ నివేదికను సమర్పిస్తూ అన్నారు. “ఉత్తేజవంతమైన ప్రైవేట్ రంగం ఉద్యోగాలను కల్పిస్తుంది, జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సరుకులు, సేవలను అందిస్తుంది, ఆరోగ్యం, విద్య, ఇతర సేవలలో ప్రభుత్వ పెట్టుబడులకు అవసరమైన పన్నులను

సమకూరుస్తుంది. కాని తరచు ప్రభుత్వాలు అసమర్థనీయమైన ప్రమాదాలు, వ్యయాలు, పోటీకి ఆంక్షలను కల్పించడం ద్వారా ఈ నిధుల సైజును వక్రీకరిస్తాయి''.

ప్రతి ఒక్కరికీ మెరుగైన పెట్టుబడుల వాతావరణం అన్న శీర్షిక గల ఈ నివేదికను 53 అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 30 వేల సంస్థలకు పైగా సర్వేలు, బ్యాంకు తో జరుగుతున్న వ్యాపారడాటా బేస్, కంట్రీ కేస్ అధ్యయనాలు, ఇతర నూతన పరిశోధనల ద్వారా రూపొందించారు. ఉత్పాదకరంగా పెట్టుబడులు పెట్టేందుకు, ఉద్యోగాలు కల్పించేందుకు, విస్తరించేందుకు అన్ని సంస్థలకు, అవకాశాలు, ప్రోత్సాహకాలను పెంపొందించడం ద్వారా వారి పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరచేందుకు ఇది ప్రభుత్వానికున్న అవకాశాలను స్పష్టం చేస్తుంది.

అభివృద్ధి చెందిన దేశాలలో విధాన సంబంధితమైన ప్రమాదాలు సంస్థల ఆందోళనల్లో ప్రధానంగా చోటుచేసుకుంటాయి. ప్రభుత్వ విధానాల సారాంశం, అమలుపై ఉన్న అస్థిరత అన్నిటికన్నా ఎక్కువ ఆందోళనకు గురి చేసే అంశం. స్థూల ఆర్థిక అస్థిరత, విచక్షణారహితమైన నియంత్రణలు, ఆస్తిహక్కులను బలంగా రక్షించలేకపోవడం వంటివి ఇతర చెప్పుకోదగ్గ ప్రమాదాలు. ఈ ప్రమాదాలు అవకాశాలను హరించి వేస్తాయి. ఉత్పాకదంగా పెట్టుబడిపెట్టేందుకు, ఉద్యోగావకాశాలను కల్పించేందుకు ప్రోత్సాహకాలను స్తంభింపచేస్తాయి. గాటిమాలా లో దాదాపు 90 శాతం సంస్థలు, బెలారస్, జంబాలో 70 శాతానికి పైగా సంస్థలు నియంత్రణపై వ్యాఖ్యానాలు అంచనాలకు అనుగుణంగా లేవని భావిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో 80 శాతానికి పైగా సంస్థలు, ఈక్వడార్, మోల్డోవియాలో 70 శాతనికి పైగా సంస్థలు తమ ఆస్తిహక్కులను పరిరక్షించడంలో కోర్టుల పట్ల విశ్వాసాన్ని కోల్పోయాయి. విధానాలపై అంచనాలను మెరుగుపరచడం మాత్రమే కొత్త పెట్టుబడిని 30 శాతానికి పైగా పెంచిందని ఈ నివేదిక భావించింది.

సంస్థలు భరిస్తున్న ఈ విధాన సంబంధితమైన వ్యయాలు చెప్పుకోదగిన స్థాయిలో ఉండవచ్చు. అవి ఎన్నో సమర్థవంతమైన పెట్టుబడి అవకాశాలు లాభసాటిగా లేకుండా చేస్తాయి. ఈ నెల మొదటి వారంలో ప్రచురించిన 2005లో వ్యాపారం చేయడం అన్న బ్యాంకు నివేదికలో కాలం చెల్లిన, లేదా అవకతవకలో కూడిన నియంత్రణ వల్ల ఏర్పడే అత్యధిక భారాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. నియంత్రణ అన్నది ఒక పెద్ద సమస్యలో భాగం అని ప్రపంచ అభివృద్ధి నివేదిక, 2005 కూడా పేర్కొన్నది.

అవిశ్వసనీయమైన విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, నేరాలు, అవినీతి నియంత్రణల వల్ల జరిగే వ్యయాని కన్నా రెట్టింపు వ్యయాలను విధించవచ్చు. బలహీనమైన కాంట్రాక్టు అమలు, ఇతర భారమైన నియంత్రణలు కూడా కలిస్తే ఈ వ్యయాలు అమ్మకాలలో 25 శాతనికన్నా ఎక్కువకు చేరవచ్చు-లేదా పన్నుల రూపంలో సంస్థలు చెల్లించే దానికంటే మూడు రెట్లు అధికంగా ఉండవచ్చు. ఎరిట్రీ, భారత దేశం, కెన్యాలలో ఈ వ్యయాలు, అవిశ్వసనీయమైన విద్యుచ్ఛక్తి అమ్మకాలలో 10 శాతానికి పైగా ఉంటుంది. ఇక ఆర్మేనియా, అజర్

బైజాన్, పెరూలలో నేరాల వ్యయం అమ్మకాలలో 10 శాతన్ని అధిగమిస్తుంది. అల్జీరియా, కాంబోడియా, నికరాగు వాలో లంచాలు అమ్మలకాలలో సగటున ఆరు శాతానికి పైగా ఉంటాయి.

పోటీకి ఆంక్షలు కూడా అంతటా ఉన్నాయి. సంస్థలు తమ ఉత్పాదకతను వినూత్నంగా సాగించేందుకు, పెంచేందుకు ప్రోత్సాహకాలు అంత చురుకుగా లేవు. ఇవే స్థిరమైన అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అత్యధిక ప్రమాదాలు, వ్యయాలు పోటీని పరిమితం చేస్తాయి. కాని  మార్కెట్‌లలో ప్రవేశించేందుకు, బయటకు వెళ్లేందుకు ప్రభుత్వాలు విధానపరమైన ఆంక్షల ద్వారా, సంస్థలు పోటీకి వ్యతిరేకమైన ప్రవర్తనను అవలంబించకుండా అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం ద్వారా పోటీని పరిమితం చేయడం కూడా జరుగుతుంది. పోలాండ్‌లో దాదాపు 90 శాతం సంస్థలు బలమైన పోటీ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయి. జార్జియాలో సంస్థలు ఎదుర్కొంటున్న దానికంటే ఇది రెట్టింపు. బలమైన పోటీ ఒత్తిళ్లు వినూత్నచర్యలకు అవకాశాలను 50 శాతానికి పైగా పెంచగలవని ఈ నివేదిక పేర్కొంది.

ప్రమాదాలు, వ్యయాలు, పోటీకి ఆంక్షల స్థాయి, వాటి తీరుతెన్నులు  దేశానికీ, దేశానికి విస్తృతంగా వేరుగా ఉండడమే కాక, దేశాల మధ్య కూడా వేరువేరుగా ఉన్నది. బ్రెజిల్, చైనా, భారత దేశం వంటి దేశాలు, ప్రాంతాలలో ఇది వాస్తవం. అంతే కాక చిన్న దేశాలలోని ప్రాంతాలలో కూడా ఇది జరుగుతున్నది. జాతీయ మరియు ఉప–జాతీయ ప్రభుత్వాలు రెండింటికీ తమ పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్రను పోషించవలసి ఉన్నది.

పేలవమైన పెట్టుబడుల వాతావరణం చిన్న సంస్థలను కూడా దెబ్బతిస్తుంది. అసంఘటిత ఆర్థిక వ్యవస్థలో ఉ న్న వారిని మరింత తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఈ సంస్థలు ఆర్థిక మరియు ప్రజా సేవలకు అందుబాటు పొందడంలో అధిక కష్టాలను ఎదుర్కొంటున్నాయని, న్యాయవ్యవస్థపై వాటికి తక్కువ విశ్వాసం ఉన్నదని, నియంత్రణ వ్యాఖ్యానం అంచనాలకు అనుగుణంగా లేదని భావిస్తున్నాయని నివేదిక గమనించింది. విద్యుత్‌ను స్వయం ఉత్పాదన చేయవలసిన అవసరం వంటి– స్థిరమైన వ్యయాలతో కూడిన అడ్డంకులు కూడా చిన్న సంస్థలపై విచక్షణారహితంగా భారాన్ని మోపుతున్నాయి.

''సాధారణ విధానాలలో మార్పుల కన్నా అభివృద్ధి అవసరం విధానానికి, ఆచరణకు మధ్య వ్యత్యాసాలు ఉన్నాయని 90 శాతం సంస్థలు నివేదిస్తున్నాయి. ఎన్నో అభివృద్ధి చెందుతున్న దేశాలలో సగానికి పైగా ఉత్పత్తిని అనధికార ఆర్థిక వ్యవస్థ సాధిస్తుంది. ప్రభుత్వాలు ఈ వ్యత్యాసాలను పూరించి, పెట్టుబడుల వాతావారణానాన్ని తక్కువ అంచనా వేసే విధాన వైఫల్యాల వెనుక ఉన్న లోతైన మౌలికాంశాలను ఎదుర్కోవాలి'' అని నివేదిక ప్రధాన రచయిత వారిక్ స్మిత్ అన్నారు.

పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలకు చట్టాలు, విధానాలలో మార్పులు అవసరమని చెబుతూనే ప్రభుత్వాలు తమ పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు నాలుగు కీలకమైన సవాళ్లను ఎదుర్కోవలసి ఉంటుందని నివేదిక నొక్కి చెప్పింది:

- అవినీతి, అద్దె కోరే ఇతర విధానాలను అడ్డుకోవడం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మెజారిటీ సంస్థలు అధికారులతో వ్యవహరించేటప్పుడు లంచాలు చెల్లించవలసి వస్తున్నది. చాలా మంది అవినీతిని తీవ్రమైన ఒత్తిడిగా భావిస్తున్నారు. రాజకీయంగా సంబంధం ఉన్న సంస్థలు అడ్డగోలుగా పలుకుబడిని ఉపయోగించడం వల్ల విధానాలు, వాటి అమలు కూడా వక్రీకరణకు గురవుతున్నాయి.
- ప్రభుత్వ విధానాల విశ్వసనీయతను పెంపొందించడం. కొత్తచట్టాలను అమలు చేస్తారని, కొనసాగిస్తారని సంస్థలు విశ్వసించకపోతే ఆ చట్టాలను చేయడం వల్ల ప్రభావం తక్కువగా ఉంటుంది.
- విధాన మెరుగుదలకు ప్రజా మద్దతును పెంపొందించడం. మరింత ఉత్పాదక సమాజాన్ని ఏర్పర్చేందుకు ప్రజా మద్దతును నిర్మించడంలో వైఫల్యం సంస్కరణలు మందకొడిగా సాగేలా చేస్తుంది. అవి కొనసాగడం కూడా కష్టసాధ్యంగా మారుతుంది.
- విధాన ప్రతిస్పందనలు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా చూడడం. ఇతర దేశాల నుంచి వైఖరులను విచక్షణా రహితంగా అమలు చేయడం ద్వారా తరచూ పేలవమైన లేదా చెడ్డ ఫలితాలను ఇస్తాయి.

మౌలికాంశాల పంపిణీపై దృష్టి

ఆర్థిక వ్యవస్థలో అన్ని సంస్థలు, కార్యకలాపాలకు ప్రయోజనం చేకూర్చేందుకు మౌలిక పునాదులను మెరుగుపరచడంపై ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలి. ఈ నివేదిక నాలుగు ప్రధాన రంగాలలో అనుభవ పాఠాలను సమీక్షిస్తుంది.

- సుస్థిరత మరియు భద్రత .మంచి పెట్టుబడుల వాతావరణానికి సురక్షితమైన ఆస్తి హక్కులు కీలకమైనవి. పోలండ్, రొమానియా, రష్యా, స్లోవేకియా, ఉక్రేయిన్‌లలో తమ హక్కులు భద్రంగా ఉన్నాయని భావించిన సంస్థలు తమ లాభాలలో 14 నుంచి 40 శాతం వరకు తిరిగి పెట్టుబడులు పెట్టాయి. హక్కులు భద్రంగా లేవని భావించిన సంస్థలు ఈ పెట్టుబడులు పెట్టలేదు. భూమి, ఇతర ఆస్తుల

హక్కులను నిర్ధారించడం, కాంట్రాక్టు అమలు, నేరాలను తగ్గించడం, ప్రభుత్వ ఆక్రమణలను నిలిపివేయడం వంటి చర్యల ద్వారా హక్కులను సురక్షితమైనవిగా మార్చవచ్చు.

- క్రమబద్దీకరణ మరియు పన్నుల విధానం. మంచి పెట్టుబడుల వాతావారణానికి, ఇతర సామాజిక లక్ష్యాలకు క్రమబద్దీకరణ, పన్నుల విధానం ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. కాని తరచుగా విధానాలు అనవసరమైన ప్రమాదాలు, వ్యయాలు, పోటీపై ఆంక్షలను సృష్టించి అనధికార ఆర్థిక వ్యవస్థ పెరిగిపోయేందుకు దారితీస్తాయి. ఉగాండా, వియత్నాంలో మాదిరి నియంత్రణ విధానాలను క్రమబద్ధం చేయడం, కెన్యా, పెరూలో మాదిరి మెరుగైన పన్నుల నిర్వహణ, మొరోకో, ఘనాలో మాదిరి కస్టమ్స్ నిర్వహణను ఆధునీకరించడం వంటివి విజయవంతమైన సంస్కరణలలో కొన్ని.

- ఆర్థిక సహాయం మరియు మౌలిక సదుపాయాల కల్పన. అత్యధిక పెట్టుబడుల కార్యకలాపాలలో ఆర్థిక సహాయం, మౌలిక సదుపాయాల కల్పన అనేవి కీలకాంశాలు. సేవల కల్పనలో మరింత ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం కన్నా ప్రభుత్వాలు ఈ సేవలు అందించే వారికి పెట్టుబడుల వాతావారణాన్ని మెరుగుపరచడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాయి.

- కార్మికులు మరియు లేబర్ మార్కెట్‌లు . మెరుగైన పెట్టుబడుల వాతావరణం మంచి ఉద్యోగాలను ప్రజలు పొందేలా సహాయ పడుతుంది. నైపుణ్యవంతమైన కార్మిక శక్తిని పెంపొందించాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉన్నది. లేబర్ మార్కెట్ చర్యలు అందరు కార్మికులకు (ప్రస్తుతం సరైన ఉపాధిలేని వారు, అసంఘటిత ఆర్థిక వ్యవస్థతో సహ ) ప్రయోజనం చేకూర్చేలా చూడాలి. ఆర్థిక వ్యవస్థ మరింత చురుకుగా పనిచేసినప్పుడు జరిగే మార్పులకు అనుగుణంగా తమను తాము మార్చుకునేందుకు ప్రభుత్వాలు కార్మికులకు సహాయపడాల్సిన అవసరం కూడా ఉన్నది.

ప్రత్యేకమైన విధాన ప్రయోజనాలకోసం నిర్దిష్టమైన సంస్థలు, కార్యకలాపాలను లక్ష్యంగా పెట్టుకోవడం ద్వారా మౌలిక అంశాలను దాటి వ్యవహరించడం ప్రమాదరమైన వ్యూహమని నివేదిక హెచ్చరిస్తున్నది:

''ప్రభుత్వాలు దశాబ్దాలుగా ఎంపికచేసుకున్న చర్యలతోనే ప్రయోగం చేస్తున్నాయి. కాని అడ్డదారి వ్యూహాలు లేవని అంతర్జాతీయ అనుభవాలు వెల్లడిస్తున్నాయి– చాలా సందర్భాలలో అలాంటి చర్యలు అద్భుతంగా తప్పని తేలాయి'' అని ప్రైవేట్ సెక్టార్ అభివృద్ధిపై ప్రపంచ బ్యాంకు/అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ఉపాధ్యక్షుడు, ఐఎఫ్‌సి ప్రధాన ఆర్థిక వేత్త మైఖేల్ క్లైన్ అన్నారు. ఈ నివేదిక వివిధ రకాల పద్ధతులలో అనుభవాన్ని సమీక్షిస్తుంది. అలాంటి వ్యూహాలలో సహజసిద్దంగా ఉండే ప్రమాదాలను తగ్గించేందుకు మార్గాలపై మార్గదర్శక సూత్రాలను అందజేస్తుంది.

పరిపూర్ణత కాదు, నిరంతర పట్టుదల ప్రధానం

చైనా, భారత దేశం, ఉగాండా వంటి దేశాలలో విజయాన్ని ఉదహరణలుగా తీసుకుంటే ప్రతిదాన్నీ వెంటనే సాధించాల్సిన అవసరం లేదని ఈ నివేదిక స్పష్టం చేస్తున్నది. పైపెచ్చు, సంస్థలు ఎదుర్కొనే ముఖ్యమైన ఒత్తిళ్లను పరిష్కరించడం ద్వారా, ప్రస్తుతం కొనసాగుతున్న మెరుగుదలల క్రమాన్ని నిలుపుకోవడం ద్వారా గణనీయమైన అభివృద్ధి సాధించవచ్చునని ఇది పేర్కొంటున్నది. చైనాలో ఆస్తి హక్కులను మెరుగుపరచడం ద్వారా 400 మిలియన్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడే క్రమాన్ని ప్రారంభించింది. ఈ దేశంలో తొలి సంస్కరణల తర్వాత నిరంతర మెరుగుదలలు కొనసాగడం పెట్టుబడుల వాతావరణానికి సంబంధించిన దాదాపు అన్ని అంశాలను ప్రభావితం చేసింది.

ఎందుకంటే సంస్థలు ఎదుర్కొనే ప్రధాన ఒత్తిళ్లు వేర్వేరు దేశాలలో వేర్వేరుగా ఉండవచ్చు. ఒకే ప్రాంతంలో కూడా ప్రతి సందర్భాన్ని బట్టి ప్రాధాన్యతలను అంచనా వేయవలసిఉంటుంది. సంస్కరణల కదలికను కొనసాగించేందుకు సెనెగల్, టర్కీ, వియత్నాం వంటి విభిన్నమైన దేశాలు భాగస్వాములతో వ్యవహరించేందుకు, ఒత్తిళ్లను సమీక్షించేందుకు అంకితమైన సంస్థలను నెలకొల్పాయి. స్థిరమైన అభివృద్ధి సాధించడంలో సమర్థవంతమైన ప్రజా సమాచార సంబంధాలు కూడా కీలకమైన పాత్రను పోషిస్తాయని నివేదిక పేర్కొంది.

అంతర్జాతీయ ప్రపంచాలు మరింత సహాయం చేయాలి

ఒక దేశంలో పెట్టుబడిదారీ వాతావరణంలో మెరుగుదలల ద్వారా ఉద్భవించిన అభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన అంతర్జాతీయ సహాయ ప్రవాహాల ప్రభావాన్ని సులభంగా తగ్గించగలదు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు తమ పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరచడంలో సహాయపడేందుకు ప్రయత్నాలను పటిష్టం చేయవలసిందిగా ఈ నివేదిక అంతర్జాతీయ దేశాలకు పిలుపు నిస్తుంది. అందుకు అవి ఈ చర్యలు తీసుకోవాలి:

- అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెట్టుబడుల వాతావరణానికి నష్టం చేసే విధంగా అభివృద్ధి చెందిన దేశాలలో ఉన్న వర్తక ఆంక్షలు, సబ్సిడీలు, ఇతర మార్కెట్ వైరుధ్యాలను ఎత్తివేయాలి. ఇది పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలు పొందే సహాయ విలువకు నాలుగు రెట్లు ఎక్కువగా ఇది ప్రయోజనాలను అందించగలదు.
- ప్రభుత్వాలు తమ పెట్టుబడుల వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు మరింత, బాగా సమర్థవంతమైన సహాయాన్ని అందించాలి. విధాన మెరుగుదల రూపకల్పన, అమలుపై సాంకేతిక సహాయం ప్రధానంగా శక్తివంతంగా ఉండగలదు. కాని వేర్వేరు సంస్థలు, వ్యవహారాలకు ఉద్దేశించిన మద్దతు కన్నా ప్రస్తుతం తక్కువ వనరులు లభిస్తున్నాయి.
- విధాన మెరుగుదలల రూపకల్పన, అమలుపై విధాన నిర్ణేతలకు మరింత సహాయం అందించేందుకు పెట్టుబడుల వాతావరణంపై అతి పెద్ద పరిజ్ఞాన ఎజెండాను సాధించేందుకు సహాయపడాలి.

ఎంబార్గో ముగిసేలోపు జర్నలిస్టులు ఈ సమాచారాన్ని ప్రపంచ బ్యాంకు ఆన్‌లైన్ మీడియా బ్రీఫింగ్ సెంటర్ ద్వారా ఈ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు:

http://media.worldbank.org/secure/

పాస్‌వర్డ్ లేని అక్రిడెటెడ్ జర్నలిస్టులు పాస్‌వర్డ్‌ను పొందేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను ఈ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు:

http://media.worldbank.org/

ఎంబార్గో ముగిసిన వెంటనే ప్రజలకు నివేదిక, సంబంధిత సమాచారం వరల్డ్‌వైడ్‌వెబ్‌పై ఈ వెబ్‌సైట్ ద్వారా లభ్యమవుతుంది.

*The report and related materials will be available to the public on the World Wide Web immediately after the embargo expires at:* http://www.worldbank.org/wdr2005

తమ రిపోర్టులో ఈ వెబ్ అడ్రస్‌ను మీడియా సంస్థలు చేర్చేందుకు ప్రోత్సాహం లభిస్తుంది.